ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA TRADE H
Gram : BHOOMI
Phones Edit Hal—72137
Office The Lines—7 126

Date = 7-3-74

Regd. No. H/SD-6.

ఉదయం

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ గొరాశాస్త్రి

112118

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్ 74803
UGUNA
నకిలీలనుచూసి మోసపోకండి
ది సన్ యింజనీరింగు క్లంపెని

శ్రీ వెంకటేశ్వర జువెల్లర్సు
ప్రొ॥ పిల్లి వెంకటేశులు అండ్ సన్సు
స్టాకిస్టు: అద్భుత కాంతితో ప్రకాశించు
1. అమెరికన్ ఆర్టు డైమండ్సు
2. స్విస్ కల్చర్ వజ్రములు
ఫోను: 77487.
జనరల్ బజార్ సికింద్రాబాదు.
గుప్త బిల్డింగ్స్ పై అద్దెకున్న సిద్ధంబర్ బజార్ హైదరాబాదు.

సంపుటి : 14 సంచిక 150 • సికిందరాబాద్ 7—3—1974 గురువారం • 4 పేజీలు : 14 పైసలు

# ముతక ధాన్యాల రవాణాపై ఆంక్షలు రద్దు

## పుదుచ్చేరి మంత్రివర్గానికి ఆరంభంలోనే చిక్కులు

మద్రాసు, మార్చి 6 (పి.టి.ఐ) తమిళనాడు ఈనెల మూడవ వారంలో పుదుచ్చేరి అసెంబ్లీ సమావేశం కాగలదని అన్నా డి.ఎం.కె పార్టీకి చెందిన ముఖ్యమంత్రి శ్రీ ఎస్. రామస్వామి ప్రకటించగా సమావేశం వెంటనే జరుగాలని 12మంది సభ్యులు గల కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ రంగనాథరావు యానాం నుండి ఎన్నికవ ఇండిపెండెంటు శ్రీ కామెశ్వరన్ తోడంతో అన్నా డి.ఎం.కె. మెజారిటి ప్రభుత్వం ప్రారంభంలో నే ప్రతికూల పరిస్థితుల నేదుర్కొనే సూచనలు కానవస్తున్నాయి.

అన్నా డి.ఎం.కె. ప్రభుత్వాన్ని ఎంతమంది సమర్థిస్తున్నారో కచ్చితంగా లెక్కించి చూడాలని ఇద్దరు సభ్యులు గల డి.ఎం.కె. పార్టి నాయకుడు శ్రీ వాలూక్ మూరికర్ కూడా సభను తక్షణం సమావేశపరచాలని కోరవచ్చు.

కాంగ్రెస్ సభ్యులు డి.ఎం.కె సభ్యులు యానాం ఇండిపెండెంటు సభ్యుడు ఇవాళ పద్మాహ్నం జరిగిన మంత్రివర్గ ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరించారు.

వీరంతా కలిసి 30 మంది కలవు అసెంబ్లీలో 15 మంది అవుతారు. మార్క్సిస్టు కమ్యూనిస్టు సభ్యుడు మంత్రివర్గం పట్ల తన వైఖరిని ఇంకా నిర్ణయించుకోలేదని వెల్లడి ఉంది

### ప్రమాణ స్వీకారం

శ్రీ ఎస్ రామస్వామి నాయకత్వాన మొత్తం నలుగురు సభ్యులతో కూడిన అన్నా డి. ఎం. కె మంత్రివర్గం నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేసింది.

శ్రీ రామస్వామితో పాటు, ఆయన మంత్రివర్గంలోని త్రియుతులు డి. రామచంద్రన్, వి ఎమ్. సి వీరదపెరుమాళ్, ఎస్. వెంకటస్వామితో పాటు లెఫ్టినెంట్ గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

పుదుచ్చేరిలో అధికారంలోకి వచ్చిన మంత్రివరాలలో ఇది ఐదవది.

తగు మెజారిటి లేనప్పటికీ మంత్రివర్గం ఏర్పాటు చేయడం కూడా ఇదే ప్రథమం.

కాంగ్రెస్, డి ఎమ్.కె సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యుడైన శ్రీ కామెట్టి ఆ ప్రమాణ స్వీకరణ ఉత్సవానికి హాజరు కాలేదు.

# లోక్‌సభలో ఆహారశాఖ మంత్రి ఫక్రుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6 (పి. టి. ఐ)

**ముతక ధాన్యాల రవాణాపై ఆంక్షలన్నిటిని రద్దు చేస్తున్నట్లు వ్యవసాయశాఖమంత్రి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేటి మధ్యాహ్నం లోక్‌సభలో ప్రకటించారు.**

ఆ విషయం వెంటనే అమలులోకి వస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు.

ముతకధాన్యాల రవాణాపై దేశంలో ఎక్కడా, ఎటువంటి ఆంక్షలూ ఉండరాదని ఆహార పరిస్థితిని సమీక్షించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయించినట్టు ఆయన చెప్పారు.

అసలు చేయకపోవడం కంటే ఆలస్యంగా చేసినా మెదుగేనని ఈ నిర్ణయపై కొందరు ప్రతిపక్ష సభ్యులు వ్యాఖ్యానించారు

ముతకధాన్యాల సేకరణ, నువరా పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం, గత ఆదివారి ఆదేశాలు రవాణాపై ఆంక్షలు సడలించిన వివరాన్ని ఆయన ఉదహరించారు

రాజ్యసభలో శ్రీ ఎ. పి. షిండే ఇదే ప్రకటన చేశారు.

ప్రస్తుత శరీరకూటమి రాజ్యంలో పదహారు వర్షాల అనంతరం ముతకధాన్యాల సేకరణకాలని అన్నట్టు నిర్ణయించగా, కొన్ని వర్షాలు సమాంతరంగా ఉన్నట్టు సేకరణలు

### ధరల తగ్గుదల

లోక్‌సభలో మంత్రి ఈ ప్రకటన చేసిన వెంటనే ముతక ధాన్యాల ధర పరిశీలనం మేర తగ్గిపోయినది.

బొంబాయి మార్కెట్లో జొన్నలు (పట్టలు) ధర 140 రూపాయల నుండి 140 రూపాయల వరకు ఉండగా 180 రూపాయల నుండి 185 రూపాయలకు తగ్గిపోయినది.

మొక్క జొన్న ధర 165 నుండి 175 రూపాయల వరకు ఉండేది కాదే వాడు లేదు.

ఈ ధాన్యం ఉత్పత్తి చేసే ప్రాంతాలలోని రాష్ట్రాలు వర్షకులు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వు పరిణామం గురించి ఆలోచిస్తున్నారని వారి నుండి ప్రతినిధి ఒకరు తెలిపారు.

### మిజోరామ్ కల్లోలిత ప్రాంతంగా ప్రకటన

అగర్తల, మార్చి 6 (పి. టి. ఐ.)

కేంద్ర పాలిత ప్రాంతమైన మిజోరాం రాష్ట్రం మి జో రాం ప్రాంతాన్నంతటినీ ఈ నెల 1నుండి ఆరు నెలలపాటు కల్లోలిత ప్రాంతంగా ప్రకటించినట్టు నేడు వెలువడిన అధికార ప్రకటన తెలియజేసింది.

# తమిళనాడు అసెంబ్లీలో గలబా

మద్రాసు, మార్చి 6 (పి.టి.ఐ)

తమిళనాడు విధానసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా నేడు 46 నిముషాలసేపు గందరగోళం చెలరేగింది. అన్నా డి. ఎం. కె. సభ్యుడు డాక్టర్ హండి తన ప్రసంగం సమయంలో చేసిన కొన్నివ్యాఖ్యల సందర్భంలో ఈ గలబా చెలరేగింది డి ఎం కె; అన్నా డి ఎం.కె సభ్యులు ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు.

హండి సభాముఖ్యాదలకు భంగం కల్గించారని ఖండించడం వల్ల ఆయనను సభనుంచి సస్పెండ్ చేయాలని ఆరోగ్యమంత్రి శ్రీ అంబజగన్ కోరారు. తమ్మానిను సభ్యుడు శ్రీ తంగమణి వెంటనేలేచి అభ్యంతరమైన కొన్ని మాటలను ప్రతిపాదించినందుకు మంత్రిని సభనుంచి సస్పెండ్ చేయాలని అన్నారు.

అతరువాత డాక్టర్ హండి తనవ్యాఖ్యలకు వివరణ చెలబుచ్చారు. అయితేస్పీకర్ పట్ల గౌరవంతో తాను తన వ్యాఖ్యలకు వివరణ చెలబుచ్చుతున్నాని, సస్పెండ్ చేస్తారనే భయంతోకాదని ఆయనఅన్నారు.

# రాజ్యసభకు బ్రహ్మానంద రెడ్డి, రోడా మిస్త్రీ పోటీ

## కాంగ్రెస్, అధిష్ఠానవర్గం ఎంపిక చేసినవారిపై ప్రస్తుత సభ్యులు ముగ్గురి స్థానం లభించనిస్థితి

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ)

రెండేళ్ళకాలపరిధి రాజ్యసభకు జరిగే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌నుండి శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, కె. వి. రంగారావులను పోటీకిపెట్టాలని కాంగ్రెస్ పార్టి నుండి రిటోరు నేడు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రం నుండి పోటీకి ఎంపిక జేసిన ఇతర అభ్యర్థుల పేరులను శ్రీ మామిడి పూడి ఆనందం, ఓంగోలుకు చెందిన శ్రీ పి. కేశవరావు, మాజీమంత్రి శ్రీమతి రోడా మిస్త్రీ శ్రీ ఆర్. నరసింహారెడ్డి రంగారెడ్డి ఎవుతున్న వారిలో పార్టి టిక్కెట్టు లభించని ముగురు పేర్లు ఇవి: శ్రీయుతులు ఎం. శ్రీనివాసరెడ్డి నందా బాలాయపల్లి, మాటలపాటి జోసెఫ్

### మణిపూర్ శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం

ఇంఫాల్, మార్చి 6 (పి. టి ఐ)

శ్రీ మహమ్మద్ అలీముద్దీన్ నాయకత్వాన మూడు రోజుల క్రితం ఏర్పడిన పక్కా కాసన సభాపార్టి మంత్రివర్గం ఒక దక్కు రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటుండగా, మరోదిక్కు మణిపూర్ అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు నేడు క్కడ ప్రమాణ స్వీకారాలు చేశారు.

60మంది సభ్యులుగల మణిపూర్ అసెంబ్లీ స్పీకరుగా తిరిగి ఎన్నికై సభ్యుడు ఎల్. చంద్రమణిసింగ్ నేడు ప్రమాణ స్వీకారాలు చేయించారు

కాంగ్రెస్, మిత్రపక్షాల అభ్యర్థులు, మణిపూర్ పీపుల్స్ యూనియనిస్టు చెందిన 28 మంది శాసన సభ్యులు ప్రతిపక్ష పాత్రలలో కూర్చున్నారు.

# ఏప్రిల్ 15న సిక్కింలో సాధారణ ఎన్నికలు

గాంగ్‌టక్, మార్చి 6 (పి.టి.ఐ)

సిక్కింలో ప్రప్రథమంగా జరిగే సాధారణ ఎన్నికలలో ఆసెంబ్లీలోని మొత్తం 32 స్థానాలకూ నిక్కింలోని రెండు పెద్దపార్టీలు సిక్కిం కాంగ్రెస్, సిక్కిం జాతీయ పార్టీ ఇతర చిన్నపార్టీలు, ఇండిపెండెంటు మొత్తం 121 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

ఎన్నికలు ఏప్రిల్ 15న జరుగుతాయి మన ఎన్నికల ముఖ్య కమిషనర్ శ్రీ టి. స్వామినాథన్ నేడిక్కడికి స్వల్పకాలిక సందర్శన కార్యక్రమంతో వచ్చిన సందర్భంగా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ సిక్కిం ఎన్నికలకై అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇక్కడనున్న అన్నికరాల బాలు ఎన్నికల పరిశీలకులు పరిశీలిస్తున్నారని అన్నారు.

# ఏప్రిల్‌లో భారత సహాయక సంస్థ దేశాల సహాయం

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ)

భారత సహాయక సంస్థ దేశాల సమావేశం పారిస్‌లో ఏప్రిల్ 9 నుండి 11వ తేదీవరకు జరుగుతుందని భారత దేశపు దీర్ఘకాలిక విదేశీ సహాయక అవసరాలు ఐదవ పంచవర్ష ప్రణాళికా పరిశీలనం గూర్చి యీ సమావేశంలో చర్చిస్తారని తెలుస్తున్నది.

ఆ తరువాత జూన్ నెలలో సహాయక సంస్థ దేశాల వార్షిక సమావేశం జరుగుతుంది 1974-75 సంవత్సర కాలానికి ఇండియాకు ఎంతమేరకు సహాయం చేసేది యీ దేశాలు ప్రకటిస్తాయి.

ఐదవ పంచవర్ష ప్రణాళికపై పసంద బ్యాంక్ తయారుచేసిన అధ్యయన పత్రం పాతికమందికూ పారిస్ సమావేశంలో చర్చ జరుగుతుంది పక్క ఐదేళ్ళ కాలంలోను ఇండియా కోటి టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవాలని, ప్రణాళికా పత్రంలో పేర్కొన్న దానికన్నా ఎక్కువ మొత్తంలోనే విదేశీ సహాయం అవసరం జరగవచ్చని ఆ పత్రంలో పేర్కొన్నారు

భారతదేశపు ఆర్థిక పరిస్థితిపై పసంద బ్యాంక్ ప్రచురించిన పత్రంలో ఇది వివరిది. పారిస్ సమావేశానికి భారత ప్రతినిధి వర్గం ఏడీ విశ్వకపోవచ్చు. అయితే జూన్‌లో జరిగే వార్షిక సమావేశానికి సీనియర్ అధికారులు హాజరవుతారు.

ఇది ఇలాఉండగా, ప్రణాళికా సంవత్సరం 1973-74 సంవత్సర కాలంలో ధరల పెరుగుదల, తమరు సంబంధిత దృష్ట్యా ప్రణాళికా లక్ష్యాలను పథకాలనుగూర్చి పునఃపరిశీలన జరుపుతున్నది.

# బొంబాయి వద్ద జపాన్ నౌకనుమునిగి పోకుండా కాపాడిన తుపానుగాలి

బొంబాయి, మార్చి 6 (పి. టి. ఐ)

సరుకుతో పూర్తిగా నిండి ఉన్న ఒక జపాన్ టాంకర్ సముద్రంలో మునిగి పోకుండా బొంబాయిలోనే అగ్నిమాపక దళంవారు కాపాడారు.

ఈ టాంకర్ పశ్చిమమేట్ చిలు ఏర్పడ్డ నీరులోనికి ప్రవేశించింది. నీటిని అపడం టాంకర్ సిబ్బందికి సాధ్యం కాలేదు ఈ పరిస్థితిలో బొంబాయి తీవ్ర అగ్నిమాపకదళం సిబ్బంది టాంకర్‌లో ప్రవేశించి చిరామం లేకుండాపనిచేసి నీటిని బయటకు తోడివేసి అది మునిగి పోకుండా కాపాడారు.

# హిందూ మహాసముద్రం పేరుమార్పాలనేసూచన శత్రు చర్యగా పరిగణన

## అమెరికా వైఖరిపై లోక్‌సభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ స్వరణ్ సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ మార్చి 6 (పి.టి.ఐ)

హిందూ మహా సముద్రానికి "మెగాస్కర్‌సముద్ర"మని పేరుమార్చివస్తాని అమెరికా రాయబారి మొయిని హాన్ చేసిన సూచనపట్ల విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ నేడు ఆగ్రహం వ్యక్తం చేశారు

"భౌగోళిక స్థితి ఆధారంగా వచ్చినపేరును మార్చడానికి ఆయన ఎవరు? అసలేమి అమెరికా ప్రభుత్వంకానీ రాయబారి కానీ కానుకగా ఇచ్చింది కాదు" అని లోక్‌సభలో ఆయన అన్నారు.

ఇండియాకు ఈ పొంతంలోని ఇతర దేశాలకూ కొన్నివేల కిలోమీటర్ల దూరంలో ఉన్న దీగోగార్షియా అమెరికాకు బాలా పదానమైనదని మొయినిహాన్ ఇటీవల మ డాన్‌లోచేసిన ప్రకటన సరికాదనికూడా శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

అమెరికా రాయబారి ప్రకటన శత్రు వైఖరితో కూడినదిగా పరిగణించాలని మొయినిహాన్‌ను అడాంతనీయమైన వ్యక్తిగా పరిగణించి దేశంనుండి కిల్చిపోవలసినదిగా అదేశించవలసిందని శ్రీ లోగ్వాద దుమిక్ సూచించిన సందర్భంలో శ్రీ స్వరణ్‌సింగ్ పైవిధంగా అన్నారు.

మనది స్వేచ్ఛా సమాజంకల దేశమని మన పభుత్వానికి అనామోదయోగ్యమైన వైఖరి అవలంబించిన రాయబారి తమ ప్రభుత్వ వైఖరి గట్టిగా నిరసించవచ్చునని తేజ విరంగా అమెరికాలోని మన రాయబారి కూడా మన పభుత్వ వైఖరిని వివరించవచ్చునని కాబట్టి మొయినిహాన్ ప్రకటనను అదే పద్ధతిలో పరిగణించవలసిందని శ్రీ స్వరణ్‌సింగ్ కోరారు.

"ఎట్టివంటి పరిణామాలు నంభవించినా ప్రధానమైన సమస్యలపై మన విధానాలు మారే ప్రశ్న లేదని ఆయన స్పష్టంచేశారు అమెరికాకు అనుకూలంగా ఉంటే తప్ప భారత దేశంనుండి తక్కెర దిగుమతులను ఆకర్షణతలేదని అమెరికా పాలించుటకు పెంచిన వ్యవసాయ కమిటి పేర్కొన్న పక్షాలనుపై జ్ఞాప్యాన్నిస్తూ ఆయన పైవిధంగా స్పష్టం చేసారు.

ప్రకటనలు విడిచిపెట్టినప్పుడు ఇండియా ఎన్నడూ ఆర్థిక సహాయంకాని సూచనలుకాని స్వీకరించలేదని ఆయన చెప్పారు.

"తక్కెర కోటాను అనుమతించిన్నా అనుమతించకున్నా భారత ప్రభుత్వ విధానాలలో మాత్రం మార్పు ప్రసక్తి లేదు" అని ఆయన ప్రకటించారు.

మనదేశంలోని తక్కెరమిల్లు యజమానుల సంఘ ప్రతినిధులూరు భారత పభుత్వానికి ప్రాతినిధ్యం వహించడంలేదని ఆ కమిటి స్పష్టం చేసారని రాజకీయ లబ్ధిపై వ్యాఖ్యానించి నీలంలదనితూడా చెప్పారని శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు.

ప్రకటించకపోవడానికి ఉప్పు దంపడి జేసి తాకా విలేకరులతో మొయినిహాన్ ఏదో చెప్పారని అమెరికా రాయబార కార్యాలయానికి పెంచిన భాన్సరీ అధికారి నిన్న వివరించినట్టు శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు.

ప్రకటించకపోవడానికి చెప్పినప్పుడు దానిని పదిరంగుకు డాంతంతరం "సం పదాయ" మరి, ఈరిపయంలో ఆ సంప్రదాయాన్ని ఉల్లంఘించిన్నారనికూడా భాన్సరీ అధికారి అన్నట్టు శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు.

శాంతిమండలి సభ్యులు ఉద్దురాగ్ తనతో అన్న మాటలు మా తమేలెబుతున్నానని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు అలాగ్రాయంతో "నేను వివరిచవిస్తాను కాని మీరు వివరించాలి"ని కాని చెప్పడం లేదని ఆయన అన్నారు.

# శాంతి మండలంగా హిందూమహాసముద్రం

## భారతం న్యూఢిల్లీలోని దేశాల పునరుద్ఘాటన

కిలంగన్ (న్యూఢిల్లీ), మార్చి 6 (ఆలిండియా రేడియో)

హిందూమహాసముద్రాన్ని శాంతి మండలంగా మారాలని న్యూఢిల్లీలో భారత దేశాలు సంయుక్త ప్రకటనలో పునరుద్ఘాటించాయి.

# విచారణ సంఘంముందు జోజరు కావడానికి నిక్సన్ సంసిద్ధత

వాషింగ్టన్, మార్చి 6 (రాయిటర్)

అధ్యక్షుడు నిక్సన్ వ్యక్తిగత విచారణ సంఘం ముందు నేడు హాజరవుతారని అధికారిక వర్గాలు తెలిపాయి. వైట్ హౌస్ వర్గాలు ఇలా తెలిపాయి. నిక్సన్ న్యాయవాది ఫ్రాంక్ స్టర్జర్ తెలిపారు. అధ్యక్షుడు శ్రీ జనవరి 30 అనాదీ అన్నారు రాజకీయ కారణాలు ఇవి ఇలా ఉండగా ఆయన ఇప్పటికే ఇచ్చిన సమాధానాలు ఇవ్వగలరని ఆయన పేర్కొన్నారు.

వాటర్ గేట్ వ్యవహారంలో నిక్సన్ బాధ్యత గురించి ప్రశ్నించినప్పుడు న్యాయ రహస్య నిబంధనలు ఏమి రక్షణ కవచంలో నిర్ణయించవలసిన రోజులో న్యాయ వాది జేమ్స్ కెయిర్ పై ప్రకటన చేశారు

న్యూఢిల్లీ నిక్సన్ ప్రతినిధి సభ న్యాయ నిబంధనల సంబంధిత అంశాలపై చర్చ జరుగుతున్న విషయంలో వెల్ హౌస్ నిష్పాక్షికంగా ఉండకపోవడం క్రియలు అన్నారు.

# ఉప ఎన్నికలలో రిపబ్లికన్ విజయం

బాల్టిమోర్ గేట్ వ్యవహారంలో చిక్కుకొని ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధ్యక్షుడు నిక్సన్ రిపబ్లికన్ పార్టి సాధించాల్సిన కాలిఫోర్నియాలో ఎడు గురు డెమోక్రాటిక్ సభ్యులను పోటీలో ఓడించి విజయం సాధించింది.

రిపబ్లికన్ పార్టికి చెందిన జార్జిన్ టాడ్ మృతికలు ఉ కాని ఎన్నికలు లాస్ మార్టినో అయిన స్థానంలో గెలిచారు కాబట్టి గేట్ వ్యవహారంలో ఎన్నికలతో నిమిత్తం లేదని అయిన ప్రచారం చేశారు.

# ఒరిస్సా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్ మార్చి 6 (పి.టి.ఐ)

శ్రీ నందిని సత్పథి ఒరిస్సా మంత్రివర్గం నేడిక్కడ గవర్నర్ శ్రీ డి. డి. జెట్టి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసింది.

ఉత్కళ ప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు, డిప్యూటి మంత్రివర్గానికి ఎంపిక చేయబడిన శ్రీ జగన్నాథ పట్నాయక్ జి డి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకాలేదు. తరువాత రోజున కాకపోవచ్చునని కారణమేమిటో సరిగా తెలియరాలేదు.

ఈ మంత్రివర్గంలో మొత్తం ఆరుగురు కేబినెట్ మంత్రులు. తొమ్మిదుగురు సహాయమంత్రులు. ముగ్గురు డిప్యూటి మంత్రులు ఉన్నారు.

నేడు ప్రమాణ స్వీకారంచేసిన కేబినెట్ మంత్రులు శ్రీయుతులు బిజాయకేతన్, ఫూల్ బి పిరిబాక్, యదునాథ్ దాస్, మహాపాత్ర, శ్రీ బలరామ్ పాణిగ్రాహి, అప్పుబహదూర్.

సహాయమంత్రులు: శ్రీ యుతులు సుందర్ నాయక్, సోమనాథ్ రథ్, రామచంద్ర ఉల్కా, ప్రద్యుమ్నందాస్ బిస్వాల్, దయాలోకన్ శెట్టి, దాస్, డాక్టర్ త్రిపాఠి సింధుబోస్, నాథర్ బెహరా, బలిహార్ సింగ్, కనుచరణ్ లెంకా బాగిరథి తోమాలో.

డిప్యూటి మంత్రులు: శ్రీయుతులు షిరీ మురుంగుల్, కిషోరీ మోహన్

శ్రీయుతులు బిశ్వాల్ అధ్యక్షుడు, అంకే నరసింహదాస్, శ్రీ బలభద్ర పాణిగ్రాహి ఉపాధ్యక్షులు లోగడ కలుపుకు మంత్రివర్గంలో పని చేశారు

పరాయి, మంత్రులలో ముగురు శ్రీయుతులు సోమనాథరథ్, దాస్ కేబినెట్ హోదాలో ఉన్నారు.

ఒరిస్సా శాసన సభ్యులు ఎంతమంది ఉన్నారు అనే విషయం కచ్చితంగా తెలియలేదు. ఇరవై ఒకటి మంది సభ్యులుగల ఒరిస్సా మంత్రివర్గం నేడిక్కడ గవర్నర్ శ్రీ డి. డి. జెట్టి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసింది.

ఉత్కళ ప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు, డిప్యూటి మంత్రివర్గానికి ఎంపిక చేయబడిన శ్రీ జగన్నాథ పట్నాయక్ జి డి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరుకాలేదు. తరువాత రోజున కాకపోవచ్చునని కారణమేమిటో సరిగా తెలియరాలేదు.

46 నిముషాలపాటు ప్రమాణస్వీకారోత్సవం జరిగిన అనంతరం శ్రీమతి నందిని శతపథి, ఇతర మంత్రులు సభ్యులు రాజభవన్ నుండి బయటకు రాగానే ప్రజలు ఉత్సాహంతో వారిని శ్రీమతి నందిని శతపథి నివాసస్థానం వరకు తీసుకొని వెళారు

డిప్యూటి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయవలసి యున్న శ్రీ జగన్నాథ పట్నాయక్ పారిస్ ఊరు విశ్వవేదికకు వచ్చినందున ఉత్సాహంతో కాకపోయారని ముఖ్యమంత్రి శ్రీమతి నందిని శతపథి చెప్పారు.

# కరణ్ సింగ్‌తో జూనియర్ డాక్టర్ల చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ)

ఆరు రోజులుగా రాజధానిలోని ఎయిమ్స్ ఆస్పత్రులలోని 2 వేల మంది జూనియర్ డాక్టరు తొలిసారిగా సమ్మెను విరమించే విషయమై కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టరు కర్ణసింగ్, జూనియర్ డాక్టర్ల పెడరేషన్ పతినిధులమధ్య నేడు అర్థరాత్రిదాటిన తర్వాతకూడా చర్చలు కొనసాగుతున్నాయి

చర్చలు సాయంత్రం 4-30 గంటలకు పారంభమైనాయి. కొంతవరకు చర్చలు సాగిన అనంతరం ఒక అరగంట విరామ సమయంలో చర్చలలో పాల్గొన్న జూనియర్ డాక్టర్ సంఘం పతినిధులు ఆరోగ్య మంత్రి ప్రతిపాదించిన పథకాన్ని గురించి తమ సహచరులతో సంప్రదించారు.

ఇరువైపుల మధ్య రేపు ఒప్పందం కుదిరే సూచనలు కానవస్తున్నాయి.

# కర్నూలు కలెక్టరుకు జూనియర్ డాక్టర్ల మెమొరాండం

కర్నూలు, మార్చి 6 (పి.టి.ఐ)

హౌస్ సర్జన్లు, హౌస్ సర్జన్యుయిట్లతో సహా మూడు వందల యాభై మందికి పైగా జూనియర్ డాక్టరు వేరు ఊరేగింపుగా కలెక్టర్ బంగ్లాలదుంనికి వెళ్లి ఒక మెమొరాండం సమర్పించారు.

తమ సమస్యల పట్ల తీవ్రంగ ఆలోచించాలని మెమొరాండంలో కోరారు

# నాలుగు పెద్దనగరాల్లో ఏడాది ముందుగానే రైలు టిక్కెట్లరిజర్వేషన్

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ)

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు నగరాలనుండి బయలుదేరే అన్ని రైళ్లలోను అన్ని తరగతులకు ఏప్రిల్ 15నుండి ఏడాది ముందుగానే టికెట్లు రిజర్వేషన్ చేయబడుతాయి.

ఈ నిబంధనలు ఢిల్లీలోని రైల్వే భవన్‌లో జరిగిన రైల్వే కమిటి సమావేశంలో రైల్వే శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ తెలియజేశారు.

# కరణ్ సింగ్ తో జూనియర్ డాక్టర్ల చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ)

ఆరు రోజులుగా రాజధానిలోని ఎయిమ్స్ ఆస్పత్రులలోని 2 వేల మంది జూనియర్ డాక్టరు తొలిసారిగా సమ్మెను విరమించే విషయమై కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టరు కర్ణసింగ్, జూనియర్ డాక్టర్ల పెడరేషన్ పతినిధులమధ్య నేడు అర్థరాత్రిదాటిన తర్వాతకూడా చర్చలు కొనసాగుతున్నాయి

చర్చలు సాయంత్రం 4-30 గంటలకు పారంభమైనాయి. కొంతవరకు చర్చలు సాగిన అనంతరం ఒక అరగంట విరామ సమయంలో చర్చలలో పాల్గొన్న జూనియర్ డాక్టర్ల సంఘం పతినిధులు ఆరోగ్య మంత్రి ప్రతిపాదించిన పథకాన్ని గురించి తమ సహచరులతో సంప్రదించారు.

ఇరువైపుల మధ్య రేపు ఒప్పందం కుదిరే సూచనలు కానవస్తున్నాయి.

# గుజరాత్‌లో నిత్యం కాల్పులపై చర్చకు లోక్‌సభలో అభ్యర్థన

(అంబటిపూడి ప్రతినిధి)

న్యూఢిల్లీ మార్చి 6 (పి.టి.ఐ)

ఎంతో భారతో ఆవేదనతో శ్రీ సమర్ గుహ అభిప్రాయపడినట్లు "గుజరాత్‌లో ప్రతిరోజు అనేక మంది యువకులను పరిచారులపై సత్యంగా చర్చ జరగడం అవసరమని లోక్‌సభలో నేడు అభిప్రాయపడినది.

ఈ అంశంపై చర్చకు శ్రీ సి.టి. దేవ్ లంకర్ అనుమతిస్తూ అనుమతించిన దానికి స్పీకర్ శ్రీ ధిల్లాన్ అంగీకరించారు ఈ తీర్మానం అనుమతికి అవసరమైన మద్దతు ఇవ్వడానికి ప్రతిపక్ష సభ్యులు లేచి నుంచోవలసి సభలో ఎక్కువగా లేకపోయారు

సభలో తగుసంఖ్యలో ప్రతిపక్ష సభ్యులు హాజరుగా లేకపోవడాన్ని ప్రభుత్వం సాకుగా తీసుకొనియరాదని శ్రీ హరేన్ ముఖర్జీ స్పీకరుకు విజ్ఞప్తి చేసారు. గుజరాత్‌లో రాష్ట్రపతిపాలన విధింపుపై సభలో జరిగే చర్చ సందర్భంగా యీ అంశాలు కూడా ప్రస్తావనకు రాగలవు కాబట్టి తాను యాలిగ్ ఇవ్వడం లేదని స్పీకర్ అన్నారు

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన విధింపుపై యీ నెల 21వ తేదీన జరుగనున్న చర్చను ఇంకా ముందు తీసుకొని మార్చడానికిగల అవకాశాలను పరిశీలించడానికి పభుత్వం [illegible] పోటీ వ్యవహారాల [illegible] రామమ్మో చెప్పారు.

## అహమ్మదాబాద్‌లో బాష్పవాయుప్రయోగం

అహమ్మదాబాద్:— పోలీసులు నేడు గుంపులను చెదరగొట్టడానికి బాష్పవాయువులతో బాష్పవాయువు ప్రయోగించారు. గుజరాత్‌లో ఇతర ప్రాంతాలలో సంఘటనలు జరిగినట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి సిబ్బ సమాచారం లభించ

సగరంలో శాంతి భద్రతల విషయంలో [illegible] పోలీసు పికెటింగ్‌లను తగ్గిం[illegible]

# రైలు చార్జీల హెచ్చింపునకు రాజ్యసభలో మంత్రి సమర్థన

## ప్రతిమండలానికి రైల్వేకమిషన్ ఏర్పాటుచేస్తున్నట్టు ఉపమంత్రి ఖురేషి ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 6 (పి.టి.ఐ)

మూడవ తరగతి రైలు ప్రయాణ చార్జీలు, రవాణారేటు పెంచడాన్ని రైల్వే డిప్యూటి మంత్రి శ్రీ మహమ్మద్ ఫకీరుద్దీన్ నేడు రాజ్యసభలో సమర్థించారు దీనివల్ల సామాన్యుడిపై పెద భారమేమీ పడదని ఆయన అన్నారు

రాజ్యసభలో మూడు రోజులుగా రైల్వే బడ్జెట్‌పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన నివేదించారు అన్నారు. రైల్వేల లోటును సాధారణ బడ్జెట్టు ఎదిలేసిన నట్లయితే దేశంలో ప్రజల్లోనుంచి పెరుగుతుందని ఆయన అన్నారు.

ఇప్పుడు పెరవాణా చార్జీల హెచ్చింపుపై పునః పరిశీలనకు అంగీకరించారు

పత రైల్వేమంత్రులలో రైల్వేకమిషన్లు ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రిత్వశాఖ నిర్ణయించినట్టు ఆయన ప్రకటించారు దేశంలో మొత్తం తొమ్మిది రైల్వేకమిషనులు ఉంటాయని ఆయన అన్నారు

రైల్వేలలో పరికోట్టమేమి పొదుపు చేయడానికి ఎన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

రైల్వేలలో పనిచేస్తున్న జాతీయ కార్మిక సంఘాలను తమదంగ చేయాలన్న కోర్కెను పసౌనిచా పరిశీలించి అందరి ఉద్యోగాలను కాపాడడం సాధ్యం కాదని డప్యూటీమంత్రి స్పష్టం చేసారు.

నేటి చర్చలో సభ్యులు పరిపాలనలో లోపాలవల్ల రైల్వేలకు కలిగిన నష్టాన్ని పూరించడానికి ముతపతరగతి ప్రయాణికులను శిక్షించవద్దని అన్నారు.

### లోక్‌సభలో విమర్శ

[illegible] లోక్‌సభలో నేడు [illegible] చర్చ జరిగినది

మూడవ తరగతి చార్జీలు, దొడ్డ రవాణా చార్జీల పెంచినందుకు ప్రతిపక్ష సభ్యులే కాకుండా కాంగ్రెస్ సభ్యులకూడా తీవ

## పంచాంగం

గురువారం, మార్చి 7

శ్రీ క్రోధి నామ సంవత్సర, మాఘ మాస శుక్ల పక్షం, సౌరమాన మీనం 23 రోజు, చంద్రమాన మాఘ శుక్ల పక్షం 7 రోజు, తిథి: పాడ్యమి ఉదయం గం. 7-30 నిముషాల వరకు తదుపరి విదియ పూర్తి రోజు, నక్షత్రం: పూర్వాషాఢ రాత్రి గం. 10-10 నిముషాల వరకు తదుపరి ఉత్తరాషాఢ, వర్జ్యం: ఉదయం గం. 11-19 నిముషాల నుండి మధ్యాహ్నం గం. 12-46 నిముషాల వరకు.

ఉదయం శ్రీరంగం సంబంధ వివరములూ, గృహ వాస్తవ్యులు మార్పులకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము.

మధ్యాహ్న పూర్వం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహారంభములకూ శుభము. కొనుగోలు, విక్రయములకూ అనుకూల సమయము.

వ్యాపార రంగం: పెండి అంగారములు సాతులు, పేరు యథాతథముగా నుండును. మూలధనం పెంచగలము. క్రొత్త పని, ఆకస్మిక వార్త హెచ్చును.

# ఆంధ్ర భూమి

గురువారం 7, మార్చి 1974

## విధానం-విధాతలు

**మన ప్రజాస్వామ్య వ్యవస్థలో** నవాలవపార్టీలు మొలిచి అట్టహాసం చేస్తుండేసరికి ఇక్కడ మన ప్రజలు విసిగెత్తి, పార్టీల బాహుళ్యాన్ని చూసి చికాకుపడి, శాశ్వతంగా కాంగ్రెస్‌కే పట్టం కట్టవలసిన స్థితిచూసి ప్రజాస్వామ్యంపట్ల క్రమంగా విశ్వాసం పోగొట్టుకుంటున్నారు ప్రజాస్వామ్యం అనడం భావ్యం కాదేమో? కాని ప్రజాస్వామ్యం పెడదారిపట్టే సరికి దానిపట్ల అభిమానాన్ని కోల్పోతున్నారు. ఇక్కడ మన వెడద పార్టీల బాహుళ్యమైతే అక్కడ బ్రిటన్‌లో ద్విపక్ష ప్రజాస్వామ్య వ్యవస్థ బాళ్కకు రాను రాను నిరాశ కలిగిస్తున్నది ఇక్కడ కొంచెం వివరణ అవసరం; రెండు పక్షాలే ఉండటం వలన ప్రజలు విసుగు చెందకుండేలేదు. రెండింటి మధ్య ఏ మంత వ్యత్యాసం కానరానందువలన పార్టీ ప్రజాస్వామ్యంపట్ల ఆసక్తి కోల్పోతున్నారు. బ్రిటన్‌లో మొన్న జరిగిన జనరల్ ఎన్నికలలో ప్రజలు ఎవరిని గెలిపించాలో నిర్ణయించుకోనలేక లేబర్ కన్సర్వేటివ్ పార్టీలకు ఇంచుమించు సమానంగా సీట్లు పంచిపెట్టారు. విజయం ఎవరిదో ఎవరూ తేల్చలేరు. వయోజనులందరికి ఓటింగ్ హక్కు అనే ప్రాతిపదికపైన ఎన్నికలు జరుపడంలో మనకు 22 ఏండ్ల అనుభవం మాత్రమే ఉన్నది. వయోజనుల ఓటు సూత్రం అటుంచితే పార్లమెంటరీ ప్రజాస్వామ్య నిర్వహణలో బ్రిటిష్ వారికి శతాబ్దాల అనుభవం ఉన్నది. మొన్నజరిగిన బ్రిటిష్ ఎన్నికలలో ప్రధాన సమస్య ఒకటే ఒకటి దానికి అనుసంధానించిన సమస్యలు మరికొన్ని ఉన్నాయనేది విషయాంతరం. 1918సంవత్సరంనుండి అక్కడ లిబరల్ పార్టీ ప్రాబల్యం క్షీణిస్తూ వచ్చింది. నామమాత్రంగా ప్రతి ఎన్నికలోను ఒకటి అరసీట్లు లిబరల్ వాదులు గెలుచుకుంటున్నారు. ప్రధానమైన పార్టీలు రెండే రెండు. లేబర్, కన్సర్వేటివ్, వారి పాలసీలలో గమనితగ్గ క్రమానుగతంగా వ్యత్యాసం అదృశ్యమవుతూ వస్తున్నది. ఆ యా సమస్యల పట్ల వారి విధానాలలో మౌలిక పైన తేడాలు అంతగాలేవు. ఏ దేశపు విధానంలోనూ జాతీయ విధానాలలోనూ బాలావరకు ఒకే వైఖరిని అవలంబిస్తారు. ఇది చూసి క్రమంగా యువతరానికి సిరుత్సాహం వచ్చింది. ఎవరిని గెలిపించినా ఒకటేనని పెదవి చప్పరిస్తున్నారు దాని ఫలితమే నిన్నటి ప్రతిష్టంభన చివరకు లేబర్ పార్టీ అధికారంలోకివచ్చింది దేశానికి ఒక ప్రభుత్వమంటూ ఉండాలి కదా.

ఇక్కడ మన దేశంలో పెక్కు పార్టీలున్నాయికాని నీతి బాహ్య ప్రవర్తనలోనూ అవకాశవాదం లోనూ ఒక దానికి ఒకటి ఎంత మాత్రము తీసిపోవు; జాతీయ సమస్యలను సహితం పార్టీ స్వప్రయోజనాలనే దృక్పథం నుండి మాత్రమే పరిశీలించి అనుస్పందిస్తాయి పాలసీ విధానాలలో బ్రిటిష్ ప్రభుత్వాలకు కొంతలో కొంత నిర్దిష్టమైన అభిప్రాయాలూ, ఆశయాలూ ఉంటాయి. నిన్న మొన్నటి ఎన్నికలను అనివార్యంచేసిన కారణం ఏమిటి? అక్కడి బొగ్గుగని కార్మికులు మాసాలతరబడి సమ్మె చేస్తూ పారిశ్రామికోత్పత్తిని స్థంభింపచేశారు. వేతనాలను విపరీతంగా పెంచాలని మొండికేశారు. కన్సర్వేటివ్ ప్రభుత్వాన్ని కూలదోయడమే వాళ్ళ ఉద్దేశం. అప్పటి ప్రధాని శ్రీ హీత్ చాలా వరకు వాళ్ళ కోర్కెలను తీర్చడానికి సమ్మతించినా లాభం లేకపోయినది ఈ సమస్యపైన ప్రజాభిప్రాయం ఎలాఉన్నదో తేల్చుకోవడానికి ఆయన పార్లమెంటును రద్దుచేసి జనరల్ ఎన్నికలను జరిపించారు బ్రిటిష్ ప్రజలు అచ్చితమైన నిర్ణయానికి రాలేక పోవడానికి వేరే కారణాలు ఎన్నోఉన్నాయి. యువతరంలో నిరాశ అలముకున్నది అసలు జాతి ఆలోచనా సరళిలోనే మౌలికమైన మార్పులు రావాలి కాని అధునాతన పారిశ్రామిక సమాజ సమస్యలకు పాతకాలపు పరిష్కారమార్గాలు నిరర్థకమని యువతరం వారు భావించారు. బ్రిటన్‌లో క్రమంగా యువతరం ప్రాబల్యం రాజకీయాలలో ఎక్కువవుతున్నది.

పాతకాలపు ఒరవడులలోనే కాంగ్రెస్ పార్టీలు పరిభ్రమిస్తున్నాయి తీరుచూసి బ్రిటిష్ ప్రజలు అసంతృప్తి చెందుతున్నారు. వాళ్ళు ప్రజాస్వామ్య జీవన విధానాన్ని గాఢంగా ప్రేమిస్తున్నారు కాని. దాని పరిరక్షణ కోసం ఎంత త్యాగమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నారు కాని, రాజకీయపార్టీలనూ నాయకులనూ గౌరవించి అనుసరించడానికి మాత్రం సిద్ధంగాలేరు. నవ సమాజ నిర్మాణానికి పాతకాలపు నాయకులు పనికిరారని వాళ్ళ నిర్ణయంగా ప్రకటిస్తున్నారు. ఇక్కడ మన దేశంలోకూడా ఇంచుమించు అలాంటిస్థితియే దాపురించింది ప్రజలందరికి ప్రజాస్వామ్య వ్యవస్థ మాత్రమే కావాలి పాలకులూ, తదితర రాజకీయ నాయకులూమనప్రజాస్వామ్య నిర్వహణలో బ్రిటిష్ వారికి శతాబ్దాల అనుభవం ఉన్నది. మొన్నజరిగిన బ్రిటిష్ ఎన్నికలలో ప్రధాన సమస్య ఒకటే ఒకటి దానికి అనుసంధించిన సమస్యలు మరికొన్ని ఉన్నాయనేది విషయాంతరం. 1918సంవత్సరంనుండి అక్కడ లిబరల్ పార్టీ ప్రాబల్యం క్షీణిస్తూ వచ్చింది. నామమాత్రంగా ప్రతి ఎన్నికలోను ఒకటి అరసీట్లు లిబరల్ వాదులు గెలుచుకుంటున్నారు. ప్రధానమైన పార్టీలు రెండే రెండు. లేబర్, కన్సర్వేటివ్, వారి పాలసీలలో గమనితగ్గ క్రమానుగతంగా వ్యత్యాసం అదృశ్యమవుతూ వస్తున్నది. ఆ యా సమస్యల పట్ల వారి విధానాలలో మౌలిక పైన తేడాలు అంతగాలేవు. ఏ దేశపు విధానంలోనూ జాతీయ విధానాలలోనూ బాలావరకు ఒకే వైఖరిని అవలంబిస్తారు. ఇది చూసి క్రమంగా యువతరానికి సిరుత్సాహం వచ్చింది. ఎవరిని గెలిపించినా ఒకటేనని పెదవి చప్పరిస్తున్నారు దాని ఫలితమే నిన్నటి ప్రతిష్టంభన చివరకు లేబర్ పార్టీ అధికారంలోకివచ్చింది కూడా అదేస్థితికివచ్చింది మనది ప్రపంచమంతటిలోకి సంఖ్యాపరంగా పెద్ద ప్రజాస్వామ్యం బ్రిటిష్‌వారిది ప్రపంచమంతటిలోకి కడుప్రాచీనమైన ప్రజాస్వామ్యం ఇక మిగిలినది అమెరికా, అక్కడ ప్రజాస్వామ్యం అదేశంబలాన్ని ఇటి ప్రపంచమంతటిలోకిగొప్ప ప్రజాస్వామ్యం. అత్యధిక రాజకీయ నాయకులుకూడా నైతికంగా అధోగతికి దిగజారి ప్రజాస్వామ్య వ్యవస్థను భ్రష్టుపటిస్తున్నారని బాటర్‌గేట్ ఉదంతం రుజువుచేసింది. ఈ విధంగా ప్రపంచంలో ప్రజాస్వామ్య వ్యవస్థకి కాలం చెల్లే సమయం వచ్చిందా? లేదా ప్రస్తుతందానికి గ్రహణం పట్టిందా? రెండోదే నిజమనిపిస్తున్నది వ్యవస్థలన్నిటిలోకి ప్రజాస్వామ్యమే విశ్వమైనది ఐతే నేటి విపరీతమైన సాంకేతిక వైజ్ఞానిక ప్రగతివల్ల సర్వతా పాలకులలో నైతిక విలువలువారించి పదవీ తృష్ణ మాత్రమే మిగిలింది ప్రజలకు ఎంత దూరమైనా, ప్రజలు తమను ఎంత ఈసడిస్తున్నా ప్రజలను ఓడించి మొండిగా అధికారంలో కూర్చునేశక్తి ప్రజాస్వామ్య పాలకులకు సహితం నేటి సాంకేతిక ప్రగతి ప్రసాదించింది; ఇండియా బ్రిటన్, అమెరికా దేశాల ప్రజాస్వామిక దుస్థితి నిఖిల ప్రపంచ ప్రజాస్వామ్య ప్రియులందరికి ఒక హెచ్చరిక, ఒకగుణపాఠం మానవత్వంతో కూడిన నాగరిక దేశాలకు ప్రజాస్వామ్య ప్రభుత్వాలు మినహా ఇంకేమీ శుభదాయకంకావు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజాహితరంగంలో నైతిక విలువలను కఠోరంగా పాటిస్తూ ఆర్థిక సమానత్వాన్ని సాధించడం మినహా మార్గాంతరం లేదు

# ఆస్పత్రులలో గౌరవ డాక్టర్ల నియామకం పద్ధతి రద్దు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6

వైద్య సంస్థలలో గౌరవ వైద్యాధికారులను నియమించే పద్ధతిని రద్దుచేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

గౌరవ వైద్య అధికారులు సివియర్, వత్యేక ప్రావీణ్యత కలవారు అయినప్పటికి వారు ఆస్పత్రులలో రోగులను సరిగా చూడటంలేదని ఆస్పత్రులలో అవకాశాలను వారు తమ స్వయోజనాలకోసం వాడుకుంటున్నారని ప్రభుత్వం వారి తీసివేతకు ఉత్తర్వులో తెలియజేసారు.

సమాన అర్హతకలిగి, ఉత్సాహంతో పనిచేయాలనుకునే యువ డాక్టర్లు గానీ, ప్రజలుగానీ ఈ గౌరవ డాక్టర్ల పద్ధతినచు అనుకూలంగా లేరని, ముఖ్యంగా పేద రోగులు దీనివల్ల నష్టపోతున్నారని తేలని ఆ ఉత్తర్వులో తెలిపారు.

గౌరవ డాక్టర్ల నియామకం పద్ధతివల్ల యువకులు తమ ప్రావీణ్యతను వినియోగించేందుకు అవకాశాలు ఉండటంలేదని అందువలనే ఈ పద్ధతిని రద్దుచేసామని ఆ ఉత్తర్వులో వివరించారు.

రాష్ట్రం మొత్తంమీద వివిధ వైద్య సంస్థలలో సుమారు 100 మంది గౌరవ వైద్యాధికారులు ఉన్నారు.

## విశాఖపట్టణంవద్ద బస్సు, లారీ ఢీకొని ఇరువురి మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6

విశాఖపట్టణం విమానాశ్రయం సమీపంలో గత సోమవారం ఒక బస్సు, లారీ ఢీకొని ఇద్దరు మరణించారు. తొమ్మిది మంది గాయపడినారు.

ఆ బస్సు లారీ పోలీ పనిచేస్తున్న పనివారలను తీసుకొని వెళుతున్నది. ఉక్కు రేకులను లారీలో తీసుకొని వెళ్ళుతున్నది. ఈ రెండు ఢీకొనడంతో లారీ డ్రైవర్‌లోని రేకులు బస్సు బాడీలోకి దూసుకొని వెళ్ళి దానిలోని ప్రయాణీకులు గాయపడినారు వారిలో ఇద్దరు మరణించారు రెండు శకటాల డ్రైవర్లను అరెస్టు చేశారు.

## 9న 'మృదంగ కేసరి' ముళ్లపూడి లక్ష్మణరావు స్మారకసభ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 6

"మృదంగ కేసరి" ముళ్లపూడి లక్ష్మణరావు స్మారకసభ ఈ నెల 9వ తేదీన ఉదయం 8గంటలకు నారాయణగూడాలోని వై.ఎమ్.సి.ఎ హాలులో జరుగుతుందని ఈ కార్యక్రమ సంఘం కన్వీనర్ శ్రీ దర్శాల వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు

రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేకాధికారి శ్రీ పరమహంస అధ్యక్షత వహిస్తారు

ఉదయం 8గంటలకు జరిగే ఈ సభలో శ్రీ దోరేశాగడ్డపాటి, శ్రీ పేరి సుబ్బారావు, శ్రీ బాబాజాగిర్దార్, శ్రీ వి.అంజయ్యలు ప్రసంగిస్తారు.

ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు శ్రీ పి. సోమేశ్వరరావు వీణకచేరి, శ్రీ నాసావద్యనాథం గాత్రకచేరీలను ఏర్పాటు చేశారు.

## తమిళనాడు డిప్యూటీ స్పీకర్‌ను తొలగించే ప్రతిపాదనపై 9న చర్చ

న్యూఢిల్లీ, మార్చి 6 (పి.టి.ఐ.)

జనతా డి.ఎం.కె. నుండి వేరిపోయి అన్నా డి.ఎం.కె. లో చేరిన డిప్యూటీ స్పీకర్ పి. శ్రీనివాసన్‌ను ఆ పదవినుండి తొలగించే ప్రతిపాదనను తమిళనాడు విధానసభ ఈ నెల 9న చర్చకు తీసుకుంటుంది

తొలుత ఈ అంశాన్ని ఈనెల 12న చర్చకు తీసుకొనడానికి స్పీకర్ నిర్ణయించారు కాని సభా నాయకుడు వి. ఆర్. నెడుంచెజియన్ తెచ్చిన ప్రతిపాదనను అనుసరించి తొమ్మిదవ తేదీకి దీనిని మార్చారు. అధికారపక్షం శాసనసభ్యుడు ఎస్ కంద స్వామి డిప్యూటీ స్పీకర్‌ను ఆయన పదవినుండి తొలగించాలనే తీర్మానాన్ని ప్రతిపాదించడానికి తొలుత విధానసభ అనుమతి కోరినది.

డిప్యూటీ స్పీకర్‌ను ఎకారణాన ఆ పదవినుండి తొలగించాలో తీర్మానంలో పేర్కొనడం జరుగలేదని కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు కె. టి. కె తంగమణి తెలిపిన అభ్యంతరాన్ని స్పీకర్ కె. గోవిందన్ అంగీకరించలేదు.

## రెండు లారీలు ఢీకొనగా లారీ క్లీనర్ దుర్మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6

ఒకలారీ డ్రైవర్ నిద్ర పోవడంవలన వరిస్థితులో మంజీరాకు సమీపంలోని గడ్డపలారీలు రోడ్డును దాటబోతుండగా వెనుకనుండి డ్రైవర్ ఒక లారీ పుట్‌బోర్డు మీదనిలబడి నిద్రపోతున్నాడు. ఆ లారీ క్లీన

సూపరింటెండెంటు

హోమ్ పరీక్షల ఏజన్సీ

యాటుచ్చు, హైదరాబాదు.

## టెండరు నోటీసు

ఈ దిగువ సుదర్శనించిన వస్తువులకు 15.3.1974న జరిగే లాటరీ 3.00 గంటల వరకు హైదరాబాద్ యూనిట్‌పురు పబ్లిక్ హోమ్ పరీక్షల ఏజన్సీ వద్ద టెండర్లను ఆహ్వానించి టెండర్లను అనుసరించి సరఫరా చేయవలసిందిగా కోరుచున్నవి.

| క్రమ సంఖ్య | వస్తువులు | లాట్ నెం. | పరిమాణము | సెక్యూరిటీ డిపాజిట్ |
|---|---|---|---|---|
| 1 | బియ్యము దొడ్డు అండ్ | 1. | 300 00 క్వి. | 1,000 00 రు. |
| 2 | పప్పులు, కిరాణా సరుకు తగ్గిలా | 2. | 100 00 క్వి | 200 00 రు. |
| 3 | కాయకూరలు | 3. | 50.00 క్వి. | 200 00 రు. |
| 4 | మాంసము ఎముకలేకుండా | 4. | 50 00 క్వి. | 100.00 రు. |
| 5 | ఎండు కట్టెలు (పగుల కొట్టినవి) | 5. | 50.00 క్వి. | 200.00 రు. |

టెండరు 15.3.1974 సాయంత్రము 3 00 గంటల వరకు పెట్టబడిన వస్తువులు మరియు అదేరోజు సాయంత్రము 4 గంటలకు సూపరింటెండెంట్ గారిచే టెండరు దాఖలు చేసినవారి ఎదుటగాను లేదా వారి ఏజెంటు సమక్షములో లిఖితపూర్వకమైన అనుమతి పొందిన ఒక్కొక్క ఏజెంటు ఎదుటగాను టెండరు తెరవబడును. టెండరులో నహా ఎదుట నుండిన ఒకటికి పైగా టెండర్లు వచ్చినట్లయితే రు. 1,000 రు. పాత్రెన్సు సర్టిఫికెట్టు మరియు పారామును నగదు రు. 2.00 రసీదు సూపరింటెండెంటు కార్యాలయం నుండి పొందవలయును. పై వస్తువులు పరిస్థితులోను ఉన్నవి. టెండరుదారు మిగిలిన వివరములన్నియు కార్యాలయమునుండి పొందవలెను. కార్యాలయమునుండి పంపబడు టెండర్లు మాత్రమే పరిగణింపబడును.

సూపరింటెండెంటు

(DIPR & T-1412)

తేది 2-3-74

నెం. కృతిక/ II /74అకడమిక్

## ప్రకటన

కోర్సు గ్రాడ్యుయేట్ కోర్సులకు అడ్మిషన్కి ప్రవేశ పరీక్ష

1973-74 అకడమిక్ సంవత్సరానికి డిగ్రీ హోమ్ గ్రాడ్యుయేట్ కోర్సులలో అడ్మిషన్కి ప్రవేశ పరీక్షలను నిర్వహించుటకు ఉస్మానియా యూనివర్సిటీ నిర్ణయించినది కొన్నవని అందరు సంబంధించిన వారందరికి తెలియజేయడమైనది.

ఎం ఎ – 1 తెలుగు
2 తెలుగు
3 తత్వశాస్త్రం
4. స్టాటిస్టిక్స్
5 ఫిలాసఫీ
6 ఎకనమిక్స్
7 హిస్టరీ
8. పొలిటికల్ సైన్సు
9 పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్
10. సోషియాలజీ
11. సైకాలజీ సైన్సు (బి ఎస్ ఎస్.సి.)

ఎం. లిట్ కోర్సు

ప్రమాణిక: ఎం ఎ ఎ (ఉదయం, సాయంత్రం) మరియు ఇర్వ్‌లిటరేచర్ కోర్సులకు ప్రవేశ పరీక్ష విధానం ఎప్పటిలాగానే కొనసాగించబడును.

బి ఏ/బి ఎస్.సి/బి కామ్ డిగ్రీ పరీక్షలను లేదా సమానమైనదిగా గుర్తింపబడిన పరీక్షను ఉత్తీర్ణులైన అభ్యర్థులు పై సబ్జెక్టులలో ఎం. టెస్ట్ పరీక్షకు హాజరగుటకు అర్హులు.

పై కోర్సులలో అడ్మిషన్కి అర్హులు ఎం. టెస్ట్ పరీక్షకు హాజరగుటకు కోరు అభ్యర్థులు పరీక్ష రుసుము రు. 2-00 తో పాటు సర్టిఫికెట్లు మరియు పారామును నగదు రు. 2-00 రసీదు సూపరింటెండెంటు కార్యాలయం నుండి పొందవలయును. పూర్తి పరిస్థితులలోను మాత్రమే పంపబడును మిగిలిన వివరములన్నియు కార్యాలయమునుండి పొందవలెను. కార్యాలయమునుండి పంపబడు వివరములు మాత్రమే పరిగణింపబడును.

సూపరింటెండెంటు

(DIPR & T-1412)

## సుందర్ నగర్ వద్ద 100 షాపులు ధ్వంసం

మండి. (హిమాచల్ ప్రదేశ్)

మార్చి 6 (పి టి ఐ)

ఈ సంవత్సరం 25 కిలోమీటర్ల దూరంలో సుందర్‌నగర్ వద్దగల మండి రూట్‌లో సుందర్‌నగర్ వద్దగల మండి రూట్‌లో సుమారు 6 వేల మంది జనం గత సోమవారం రాత్రి దీనిని నిప్పంటించి ధ్వంసం చేసినట్లు అధికారులు సమాచారం పంపారు. ఈ మార్కెట్‌లో 100 షాపులున్నాయి.

ఈ సమయంలో అత్యధిక భాగం సుప్రీమ్ లియాన్ పాలకుల జెండాలు వీరు కర్రలతో లియాన్ పాలకు కాలనీవద్ద ఒక ఇనప్పెట్టెలోనుంచి 3 మంది పోలీసులపై దాడి చేసి, బాంబులు, షాంపుల్ మరియు మానికి అంపశిలలు పడుతున్నట్లు పత్రికా సమాచారం వల్ల తెలుస్తుంది.

## పాకిస్తాన్‌కు ఏజెంట్లను పంపుతున్నట్లు కాబూల్‌పై ఆరోపణ

ఇస్లామాబాద్ మార్చి 6 (రాయిటర్)

పాకిస్తాన్‌లో పి డి పి పార్టీలు ఆదివారం అఫ్ఘానిస్తాన్ ఏజెంట్లను పంపుతున్నట్లు ఆరోపించాయి. పాకిస్తాన్ పరిస్థితులను అస్థిరపరచడానికి ఆఫ్ఘాన్ అమలు అయ్యేలాగా పరోక్షంగా ఆరోపణ చేశారు.

పెషావర్‌లో పీపుల్స్ పార్టీకి, రెండు మాదాలను ధ్వంసం చేయడానికి, సెంటు అను దంపిచేయడానికి మరో దేశం కూడా గెరిలాలను పంపుతున్నదని అనుమానం పాకిస్తాన్‌కు పరోక్షం ఒక్క జాతిదేశం సుంకి కాదని ఆయన అన్నారు.

ఆఫ్ఘనిస్తాన్ పేరు ఆయన ఉదహరించక పోయినప్పటికి. అయితే సందర్భంలో ఉన్నది అదేనని స్పష్టం

## ఆహార కార్పొరేషన్ సిబ్బంది ప్రదర్శనలు

హైదరాబాద్ మార్చి 6 (పిటిఐ)

